క్లుప్తంగా

రాజుకు ‘తుడుందెబ్బ’తో సంబంధం లేదు



వెంకటాపురం(కె): పూజారిగూడెంలో పీసా గ్రామ సభ నిర్వహించాలని ప్రకటన చేస్తున్న యాసం రాజుకు తుడుందెబ్బ సంఘానికి ఏలాంటి సంబంధం లేదని తుడుందెబ్బ (ఆదివాసీ హక్కుల పోరాట సమితి) జిల్లా ఉపాధ్యక్షుడు చింత సోమరాజు అన్నారు. మండల కేంద్రంలో మడకం చిట్టిబాబు అధ్యక్షతన సోమవారం తుడుందెబ్బ మండల కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూజారిగూడెం గ్రామ సభ నిర్వహించాలని తుడుందెబ్బపేరుతో ప్రెస్ నోట్ ఇచ్చిన యాసం రాజుకు సంఘంతో ఏలాంటి సంబంధం లేదని అన్నారు. రాజు సంఘం సిద్ధాంతాలను పక్కన పెట్టి స్వాలాభం కోసం వ్యాపారాలకు అలవాటు పడి గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో కుచ్చింటి చిరంజీవి, సిద్దిబోయిన సర్వేశ్వరావు తదితరులు ఉన్నారు.

జాగ్రతలు పాటించాలి

కన్నాయిగూడెం: రైతులు పంటల అనంతరం మిగిలి ఉన్న పంట వ్యర్థాలకు నిప్పు పెట్టేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సురేష్ సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. నిప్పు పెట్టడం వలన ప్రమాదాలు జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మండల కమిటీ ఎన్నిక

మల్హర్: కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘం మండల కమిటీని కారోబార్ బిల్ కలెక్టర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా అజ్మత్ అలీ, అధ్యక్షుడిగా కనుకల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా గాదేవెన సాగర్, ప్రధాన కార్యదర్శిగా నార శేఖర్, ముఖ్య సలహాదారులుగా విజయగిరి బాపు, ఎండీ కమలోద్దీన్, కోశాధికారిగా అజ్మత్ అలీ, సంయూక్త కార్యదర్శులుగా బడికెల రాజయ్య, ఎండీ అజ్మీర్‌పాషా, కోఆప్షన్ సభ్యుడిగా ఇప్ప రవీందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నియామకం

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బొంపెల్లి కిషన్ రావును ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి కిషన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

10న లోక్ అదాలత్

మహాముత్తారం: జూన్ 10న జిల్లా కేంద్రంలోని కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ రకాల కేసులను రాజీ చేసుకునేందుకు కోర్టు జూన్1నుండి 10వరకు వాదులు ప్రవాదులు కోర్టుకు హాజరైనట్లయితే కేసులను పూర్తిగా కొట్టివేస్తారని అన్నారు. కేసుల రాజీ కోసం ఫిర్యాదు దారులు, నిందితులు ఆధార్‌కార్డు తీసుకొని భూపాలపల్లి కోర్టుకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామమైన నాగారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రామినేని సుధాకర్ అనే రైతు ఎద్దు మేత కోసం గ్రామ శివారులోని పంటపొలాల వద్దకు వెళ్లింది. గాలి దుమారానికి విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. ఎద్దు విలువ సుమారురూ. 50 వేల ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రామినేని సుధాకర్ వేడుకుంటున్నాడు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఇంటింటా సర్వే చేస్తున్న సిబ్బంది



టీమోపాస్ మందు చల్లుతున్న సిబ్బంది

వాజేడు: జ్వరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల గ్రామంలో సోమవారం జ్వరాల తీవ్రత పై ఇంటింటా సర్వే నిర్వహించారు. ఎండలు పెరుగు తుండటంతో ప్రజలు వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించి ఆర్డీటీ పరీక్షలు చేశారు. బాలింతలు, గర్భిణీలను పరీక్షించి మందులను అందజేశారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న మురుగు గుంటలు, కాలువల్లో టీమోపాస్ మందును చల్లారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పర్యవేక్షకుడు కోటి రెడ్డి, ఏఎన్ఎమ్ చాయాదేవి, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శిరీష ఉన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

మంగపేట: మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలు తప్పొప్పులు లేకుండా పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని బూత్‌లెవల్ ఆఫీసర్స్(బీఎల్ఓ)లు, సూపర్ వైజర్స్‌తో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సెకండ్ స్పెషల్ సమ్మరీ రిజర్వేషన్ 2023పై పలు సూచనలు చేశారు. 2023 అక్టోబర్ 01 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటరులుగా నమోదు చేయాలన్నారు. అదే విధంగా మృతి చెందిన ఓటర్లు, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలిగించాలని, ఓటర్ల అడ్రస్ మార్పులు, పేర్లతో తప్పొప్పులను సవరించాలని దివ్యాంగులకు మార్కింగ్ చేయాలన్నారు. అందుకు సంబంధించిన ఫారం06, ఫారం07, 08 గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, బిల్‌ఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



జెడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రమేశ్

ములుగు: పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జెడ్పీ చైర్మన్, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కుసుమ జగదీశ్ పిలుపునిచ్చారు. నూతనంగా నియామకమైన యువజన విభాగం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోగిల మహేశ్, బాడిష నాగరమేశ్‌లు జెడ్పీ చైర్మన్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ.. పార్టీలో అత్యంత క్రియాశీలక పాత్రను పోషించేది యువకులేనని అన్నారు. ఉద్యమకారులను గుర్తించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, కొత్తగూడ మండలపార్టీ అధ్యక్షుడు వేణు, మండల యువజన విభాగం అధ్యక్షుడు బైకాని సాగర్, వీరస్వామి పాల్గొన్నారు.

దగ్ధమైన పంటల పరిశీలన



కాలిపోయిన పంటను పరిశీలిస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల ఆకస్మాత్తుగా నిప్పంటుకోని వరి పొలాలు దగ్ధమైయ్యాయి. కాలిపోయిన వరి పొలాలను బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించారు. సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, న్యాయ్యం జరిగిలే చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, బత్తుల తిరుపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జీ అక్కినవేన సుమన్, ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



దగ్ధమైన మొక్కజొన్న పంట



కాలిపోతున్న టేకు తోట

ములుగురూరల్: విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన మండలంలోని అబ్బాపురంలో సోమవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పంట పొలాలపైనుంచి వెళ్లిన విద్యుత్ తీగలు తగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మొక్కజొన్న పంటలకు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.35 లక్షల విలువ చేసే మొక్కజొన్న, టేకు తోట, తదితర తోటలు దగ్ధమయ్యాయి. మొక్కజొన్న పంట కాలిబూడిదవ్వడంతో రైతులు ఆవేదనకు గురయ్యారు. పరిసరాల్లోని వివిధ రకాల పంటలకు వ్యాపించడంతో భారీ నష్టం జరిగింది. రైతులు భాస్కర్, రాజేందర్‌కు చెందిన రెండున్న ఎకరాల మొక్కజొన్న , రెండు మోటారు స్టార్టర్లు, పైపులు, డ్రిప్పు పైపులు 20 గుంటల్లో ఉన్న మామిడి తోట, ఎకరం టేకు తోట కాలిపోయాయి. నల్ల సురేందర్‌కు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట కాలి పోయింది. శ్యామల లక్ష్మణ్‌కు చెందిన రెండు ఎకరాల పంట కాలి పోయింది. అడప పద్మకు చెందిన పైపులు కాలిపోయాయి.

సైబర్ మోసాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్సై అరుణ్

పలిమెల: సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన ఉండాలని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం మండలంలోని కామన్‌పల్లిలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ మాట్లాడుతూ.. ఓటీపీలు, పాస్‌వర్డులను కానీ ఇతరులతో పంచుకోవడం చేయవద్దని సూచించారు. ఓఎల్ఎక్స్ మోసాలు, ఇతర సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. హనీ ట్రాప్‌పై జాగ్రత్త వహించాలన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్స్ మిస్సింగ్ కేసులు పెరిగిపోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో రైతులకు కష్టాలు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రఘు, నాయకులు

ఏటూరునాగారం: కేసీఆర్ అసమర్థ పాలన వల్లనే రైతులకు కష్టాలు వస్తున్నాయని, రైతులు పండించిన ధాన్యం కూడా అమ్ముకోలేని దుస్థితి ఈ ప్రభుత్వంలో ఉండడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు, నాయకులతో కలిసి సందర్శించి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్కో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు లారీలు రావడం లేదు.... బస్తాలు తీసుకెళ్లడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని తెలిపారు. జూన్ నెలలో మొదలుకాస్తున్న ధాన్యం మాత్రం కొనుగోలు కేంద్రంలోనే ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన తర్వాత రైసు మిల్లుకు 40 కేజీల బస్తాను పంపిస్తే దానిపై 5 కేజీల వరకు మిల్లర్లు తరుగు తీయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత-దేవేందర్, జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మహిళా మండల అధ్యక్షురాలు, ఉపసర్పంచ్ కర్ల అరుణ, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సోదారి రామయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, ఎండీ లాల్ మహ్మద్, మండల మాజీ మహిళా అధ్యక్షురాలు కటుకూరి రాధికా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్ ,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షుడు సరికొప్పుల శ్రీనివాస్, రవి, అక్షిత్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఉద్యోగులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించిన శివశంకర్ ఇటీవల మృతు చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య సోమవారం పరామర్శిచారు. తోటి ఉద్యోగులు అందరి సహాకారంతో పోగు చేసిన రూ.16 వేలను ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ప్రోగ్రాం ఆఫీసర్ పవన్, డాక్టర్ సుకుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం: ప్రభుత్వ వైద్యశాల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం జనారోగ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆస్పత్రికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఆస్పత్రిలో ఎలక్ట్రిక్ పనులు, సానిటేషన్, స్టేషనరీ ఐటమ్స్ కొనుగోలు, ల్యాబ్‌కు అవసరమయ్యే పరికాల కొనుగోలు తదితర వాటి ఏర్పాటుకు తీర్మానం చేశారు. గతంలో ఆస్పత్రి అభివృద్ధి నిధుల దుర్వినియోగం విషయంలో అప్పటి మండల వైద్యాధికారి డాక్టర్ రామారావుపై సమగ్ర విచారణ చేపట్టి నిధుల రికవరీ చేయాలని తీర్మానం ద్వారా నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులపై సిబ్బంది మర్యాదగా నడుచుకోవడంతో పాటు వారికి కావాల్సిన వైద్య సేవలు సక్రమంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ కొమురయ్య, తహసీల్దార్ జివాకర్‌రెడ్డి, మండల వైద్యురాలు మౌనిక ఉన్నారు.

గ్రామ సభలు వాయిదా

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు పంచాయతీలో ఈ నెల 30న ఇసుక రీచ్‌ల నిర్వహణ కోసం సూరవీడు, రామాంజపురం, సూరవీడు కాలనీల్లో నిర్వహించాల్సిన పీసా గ్రామసభలను వాయిదా వేసినట్లు సోమవారం ఎంపీడీఓ అడ్డూరి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా 30న కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ ఉన్నందున వాయిదా వేసినట్లు తెలిపారు. సభలు ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



ఏటూరునాగారం: సమ్మె నోటీసును అందజేస్తున్న జీపీ సిబ్బంది



మల్హర్: ధర్నా నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

ఏటూరునాగారం: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం స్థానిక ఎంపీడీఓ కుమార్‌కు మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది మండల సంఘం అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు మాట్లాడుతూ.. జూన్ 25వ తేదీ వరకు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మె చేపడుతామన్నారు. జీఓ నంబర్ 60 ప్రకారం సిబ్బందికి రూ. 15,500ల వేతనం ఇవ్వాలని, కారోబార్‌కు రూ.19,550లు ఇవ్వాలని, జీఓ నంబర్ 51ని రద్దు చేయాలని, కారోబార్‌లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా నామకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెకు దిగుతామన్నారు. రమేష్, ప్రణయ్, శంకర్, లాలు, వెంకన్న, రవి, మినాజ్ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రీషీన్లు తమ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కుడుదుల వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఓ నాగారాజుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన మెమోరండం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎండీ ఖాజా, జిల్లా గౌరవ అధ్యక్షుడు అశోక్, రాష్ట్ర జేఏసీ కమిటీ సభ్యులు పూర్ణ తిరుపతి, జితేందర్, శ్రీకాంత్, వడ్లపూడి తిరుపతి, సమ్మక్క, సారమ్మ, సుభద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సిబ్బంది మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి, నిరసన కార్యాక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటును కేటాయించాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ నరిసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నార శేఖ ర్, సాదుల శ్రీకాంత్, అజ్మత్ అలీ, జాగిలపు శ్రీకాంత్, విజ్జగిరి బాపు, అజ్మీర్‌పాషా, బోనోతు తిరుపతి పాల్గొన్నారు.

మహాముత్తారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, స్వీపర్లు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓకు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయితీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, వాహన డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



మంగపేట: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



వాజేడులో..

మంగపేట: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హనుమకొండలో జూన్ 04న నిర్వహించిచే ఎమ్మార్పీఎస్ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ ఇరుగుపైడి మాదిగ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కొమురంభీం విగ్రహం వద్ద మహాసభ కరపత్రం ఆవిష్కరణ మండల ఇన్‌చార్జ్ సురేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించడానికి అనుకూలమైన సమయమని ఈ సమయంతో మాదిగలందరం ఏకమై ఉద్యమాన్ని కొనసాగిద్దామన్నారు. హనుమకొండలోని ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో ప్రాంగణంలో జరిగే బహిరంగసభలో మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ప్రతి గ్రామం నుంచి మాదిగ యువతీ యువకులు, మహిళలు, మేదావులు, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మడిపెల్లి శ్యామ్‌బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్పీ రాము, గుండేటి జంపయ్య, ఎలందాసరి దిలీప్, నర్సింహారావు, శ్రీనివాస్, పవన్‌కల్యాణ్, లవయ్య, శ్రీరాములు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: మంద కృష్ణ మాదిగ నిర్వహించతల పెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో సభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జూన్ 4న హనుమకొండలో నిర్వహించే మాదిగల మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు మాదిగ దండోరా జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ వావిలాల స్వామి మాదిగ, కర్నే గోపి మాదిగ, చెన్నంస్వామి మాదిగ, యేసు మాదిగ, చెన్నం నరేష్ మాదిగ, చెన్నంసమ్మయ్య మాదిగ, దేపాక లక్ష్మయ్య మాదిగ ఉన్నారు.

అశ్రిత్‌కు సన్మానం



అశ్రిత్‌ను సన్మానిస్తున్న సత్యనారాయణరావు

చిట్యాల: మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శ్రీసాయి అశ్రిత్ సివిల్ ఫలితాల్లో 40వ ర్యాంకు సాధించగా టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. ఈ సందర్భంగా అశ్రిత్‌కు శాలువా కప్పి సన్మానిచారు. ఆయన వెంట జిల్లా నాయకులు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ మోకిరాల మధువంశీకృష్ణ, మొగుళ్లపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు ఉన్నారు.